క్లుప్తంగా

నేడు కార్మికులకు యూనిఫాం, లైసెన్సులు పంపిణీ

మార్టూరు: మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్లో హమాలీలకు యూనిఫాం, లైసెన్సులు, ఫ్లడ్ లైట్లను నేడు సోమవారం ప్రారంభించనున్నారని మార్కెట్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాసరావు, రషీద్, రామారావు ఆదివారం ఒక ప్రకటన తెలిపారు. కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మార్కెటింగ్, కో ఆపరేటివ్ సొసైటీ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, పర్చూరు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త యడం బాలాజీ పాల్గొని ప్రారంభిస్తారని ప్రకటనలో చెప్పారు. కావున కార్యక్రమానికి మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

నేడు పంచాయతీ కార్యదర్శుల సమావేశం

చీరాల టౌన్: మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులు, సచివాలయాల అడ్మిన్లతో సోమవారం సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీడీవో శోభారాణి ఆదివారం తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి హాజరయ్యే పంచాయితీ కార్యదర్శులు, సచివాలయాల అడ్మిన్లు విధిగా పంచాయతీ, సచివాలయాల సమాచారం, అభివృద్ధి పనుల వివరాలతో విధిగా హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు. అలానే మండల తహశీల్దార్ కార్యాలయంలో అన్నీ గ్రామ పంచాయితీలు, మున్సిపల్ వార్డుల పరిధిలోని సచివాలయాల వీఆర్వోలతో సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తహశీల్దార్ కె.నాసరయ్య తెలిపారు. సమావేశానికి హాజరమ్యే రెవెన్యూ సిబ్బంది పూర్తి సమాచారంతో హాజరు కావాలని తహశీల్దార్ సూచించారు.

నేడు బూత్ కమిటీలు, సిద్ధం సభపై సమావేశం

చీరాల: నేడు సోమవారం సాయంత్రం 5 గంటలకు రామకృష్ణాపురం క్యాంప్ కార్యాలయంలో బూత్ కమిటీలు,సిద్ధం సభ మీటింగ్ సందర్భంగా సమావేశం నిర్వహించనున్నారని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో చీరాల శాసన సభ్యుడు కరణం బలరామ కృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ పాల్గొంటారని, కావున బూత్ కమిటీ సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు.

వైద్యశాలకు వెళ్లి పింఛన్ పంపిణీ



బల్లికురవ: వైద్యశాలలో చికిత్స పొందుతూ ఇంటికి వచ్చి పింఛన్ తీసుకోలేని పెద అంబడిపూడికి చెందిన పింఛనర్‌కు ఆ గ్రామ వలంటీరు వీ అనోక్‌బాబు గుంటూరులోని వైద్యశాలకు వెళ్లి ఆదివారం పింఛన్ అందజేశాడు. దాంతో బంధువులు వలంటీర్‌ను అభినందనందించారు.

విద్యార్థులకు నగదు బహుమతులు

చీరాల రూరల్: విద్యార్థులను చదువువైపు మళ్లించేందుకుగాను వారికి ప్రోత్సాహంగా ఉండేందుకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు పద్మ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఘంటా అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన చీరాలలోని తన కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాబోయే పదో తరగతి పరీక్షలలో కారంచేడు మండలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. ఇప్పటికే ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థులను చైతన్య పరచినట్లు చెప్పారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యనభ్యసించే పదో తరగతి విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నిత్య జీవితానికి దగ్గరగా సైన్స్

చీరాల అర్బన్: సైన్స్ అనేది నిత్య జీవితానికి దగ్గరగా ఉంటుందని శ్రీగౌతమి విద్యాసంస్థల అధినేత ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఆదివారం చీరాలలోని శ్రీరాఘవేంద్ర పబ్లిక్ స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి బాపట్ల జిల్లా కో-ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తితో కలిసి ప్రారంభించారు. సౌరశక్తి వంటి సహజ వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గవిని మణికుమార్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రయోగాలను పరిశీలిస్తున్న అతిథులు

పోలియో చుక్కలతో ఆరోగ్యానికి భరోసా

- పల్స్ పోలియో విజయవంతం
- పోలియో రహిత సమాజమే లక్ష్యం
- చుక్కలు వేసిన నియోజకవర్గ సమన్వయకర్త చిన హనిమిరెడ్డి

అద్దంకి/అద్దంకి రూరల్/జే.పంగులూరు/మేదరమెట్ల/బల్లికురవ: రెండు చుక్కలు చిన్నారుల భవిష్యత్తు అమృతం లాంటిదని.. పోలియో చుక్కలను వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. ఆయన ఆదివారం వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక అద్దంకి మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన పోలియో చుక్కల శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన బిడ్డ దగ్గర నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు విధిగా వేయించాలన్నారు. పోలియో మహ్మారిని మన దేశం నుంచి పారదోలామన్నారు. అయినా అది ఏమూలనైనా దాక్కొని ఉంటే ప్రమాదమన్నారు. అందుకే ముందు జాగ్రత్తగా ఆ వైరస్‌ను దరి చేరకుండా చుక్కలు వేయించాలన్నారు. అందుకోసం పిల్లల తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకుని వేయించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ జజ్జర ఈశ్వరమ్మ ఆనందరావు, వైద్యాధికారులు నాయకులు పాల్గొన్నారు.

☛ పోలియో చుక్కల కార్యక్రమం కొరిశపాడు మండలంలో విజయవంతమైంది. మండలంలోని ప్రాసంగులపాడు పీహెచ్‌సీ పరిధిలో 0-5 ఏళ్లలోపు 2400 మంది చిన్నారులకుగాను 2380 మందికి పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ శశికళ తెలిపారు. మేదరమెట్ల పీహెచ్‌సీ పరిధిలో 3353 మంది చిన్నారులు ఉండగా వీరిలో 3303 మందికి చుక్కలు వేసినట్లు డాక్టర్ చిట్టిబాబు తెలిపారు.

☛ మండలంలో 44 బూత్‌తో ఓ మొబైల్ టీమ్‌ద్వారా 5898 మంది చిన్నారులకు వ్యాక్సిన్ వేశామని గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి షేక్ రమీజ్ అహమ్మద్ అన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన వ్యాక్సిన్ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు

రెండు చుక్కలతో మెరుగైన సమాజం..

చినగంజాం/మార్టూరు/యద్దనపూడి/కారంచేడు: జాతీయ పల్స్ పోలియో కారంచేడు మండలంలోని కారంచేడు, స్వర్ణ, దగ్గుబాడు పీహెచ్‌సీల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద చుక్కలు వేశారు. పీహెచ్‌సీ పరిధిలో 3144 మందికి, స్వర్ణ పీహెచ్‌సీ పరిధిలో 1250 మందికి, దగ్గుబాడు పీహెచ్‌సీ పరిధిలో 2936 మందికి 98 శాతం చుక్కలు వేసినట్లు ఆయా పీహెచ్‌సీల వైద్యాధికారులు డాక్టర్ కే జెస్సీరాణి, డాక్టర్ షాలినీ, డాక్టర్ స్రవంతిలు తెలిపారు. కార్యక్రమాలను బాపట్లకు చెందిన ప్రత్యేక వైద్యాధికారి డాక్టర్ బ్రహ్మం కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ హస్మప్రియ, డాక్టర్ సురేష్, హెచ్ఈ మీనాకుమారి, పీహెచ్ఎన్ సువర్ణజ్యోతి, హెచ్ఈఓ నాగేశ్వరరావు, హెచ్‌వీలు మాధురీ సిఫోరా, వీరమ్మ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

☛ యద్దనపూడి మండలంలో మెత్తం 18 పల్స్ పోలియో బూత్‌లలో 1991 మంది చిన్నారులు ఉండగా 1912 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశామని వైద్యాధికారి శ్రీహర్ష అన్నారు. మొబైల్ టీమ్ ద్వారా కోళ్ల ఫారాలు, ఇటుక బట్టీల వద్ద 26 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశామన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ ప్రసాద్, సూపర్‌వైజర్ నాగేశ్వరావు, బోయపాటి కోటేశ్వరావు, ఏఎన్ఎమ్‌లు, ఆశాలు పాల్గొన్నారు.

పోలియో చుక్కలతో చిన్నారుల ఆరోగ్యానికి భరోసా..

వేటపాలెం: రెండు పోలియో చుక్కలు వేయిడం వల్ల చిన్నారుల ఆరోగ్యానికి భరోసానిస్తుందని వైద్యాధికారి బాలరాజు పేర్కొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రోటరీ కమ్యూనిటీ హాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు బట్టా మోహన్‌రావు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

☛ పర్చూరు బొమ్మల సెంటర్‌లో ఏర్పాటు చేసిన పోలియోచుక్కల కేంద్రాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు వైద్యాధికారి డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో చిన్నారులకు చుక్కలు వేసి కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, సీనియర్ సభ్యులు కొల్లా శివరామకృష్ణ ప్రసాద్,కోడూరి సుబ్రహ్మణ్య చారి. గడ్డిపాటి శ్రీనివాసరావు, కోట శ్రీనివాసరావు, రమేష్ చంద్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

☛ చినగంజాం, సంతరావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. చినగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డిలు చిన్నారులకు పోలియోచుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చినగంజాం ఆరోగ్య కేంద్రం పరిధిలో 2702 మందికి పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి ఎస్ విజయ భాస్కర్ తెలిపారు. ఎంపీడీఓ యూబీ వరప్రసాద్ పోలియోచుక్కలు కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ పీ సాయిశ్రీచరణ్, సీహెచ్ఓ ఝాన్సీరాణి, సూపర్ వైజర్ చిరంజీవి, ఉల్లారాణి, పీహెచ్ఎన్ బేబీ, డీఈఓ రాఘవ, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు. సంతరావూరు పీహెచ్‌సీ పరిధిలో 1130 మందికి చుక్కలు వేసినట్లు వైద్యాధికారి తెలిపారు.

☛ జే.పంగులూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివచెన్నయ్య, డాక్టర్ బాల రాజేశ్వరి మాట్లాడుతూ మండలంలో 4858 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. మిగిలిన వారికి రెండు, మూడు రోజుల్లో ఇంటింటికి తిరిగి చుక్కలు వేస్తామని తెలిపారు.

☛ ఇంకొల్లు పీహెచ్‌సీ పరిధిలో 3396 మందికి పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ టీ అంజలి, డాక్టర్ జీ భానుప్రకాష్, సీహెచ్ఓ కోటేశ్వరరావు, పీహెచ్ఎన్ సహస్ర, సూపర్‌వైజర్‌లు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

☛ ద్రోణాదుల పీహెచ్‌సీ పరిధిలో 3484 మందికి వ్యాక్సిన్ వేసి 97 శాతం పూర్తి చేశారు. మొత్తం 19 బూతుల్లో ఒక మొబైల్ వాహనం, జాతీయ రహదారిపై రెండు చోట్ల సిబ్బంది వ్యాక్సిన్ వేశారు.

☛ అద్దంకి రోటరీక్లబ్ శింగరకొండ అధ్యక్షుడు చిన్ని మురళీ కృష్ణ ఆధ్వర్యంలో ఫణీంద్రబాబు వైద్యశాల వద్ద పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ అద్దంకి లేవీ ప్రసాద్, సందిరెడ్డి శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ, నర్రా శ్రీలక్ష్మీ, అన్నంగి సుబ్బారావు, బాషా తదితరులు పాల్గొన్నారు.

95 మందికి పోలియో చుక్కలు

చీరాల అర్బన్: పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోటరీ క్లబ్ చీరాల, ఏరియా వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో చీరాల రైల్వేస్టేషన్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, బి.హేమంత్‌కుమార్. డి.వి. సురేష్, సత్యనారాయణ, బాల వెంకటేశ్వరరావు, సురేష్, రామారావు, సిబ్బంది సునీత, కుమారి, రాధా గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.



పోలియో చుక్కలు వేస్తున్న సమన్వయకర్త చిన హనిమిరెడ్డి



చినగంజాంలో పోలియో చుక్కలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో వరప్రసాద్



గుంటుపల్లిలో పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి



రావినూతలలో పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ శశికళ



వేటపాలెం: చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ బాలరాజు



ఇంకొల్లు సిమెంట్ క్వారీలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి



కారంచేడులో పల్స్‌పోలియో కేంద్రాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ బ్రహ్మం



యద్దనపూడి పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి శ్రీహర్ష



మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోలియో చుక్కలు వేస్తున్న వైద్యులు



అలవలపాడులో పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ శివచెన్నయ్య

జగనన్న పాలన మెచ్చి వైఎస్సార్ సీపీలోకి చేరిక

అద్దంకి రూరల్: రాష్ట్రంలో జగనన్న సుపరిపాలన నచ్చి ఎక్కువ మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలోకి చేరేందుకు సుముఖత వ్యక్తం చేసి, సంతోషంగా పార్టీలోకి చేరుతున్నారని అద్దంకి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పంగులూరు గ్రామంలోని జగ్జీవన్‌రావు కాలనీ చెందిన 10 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ పీపీలోకి చేరారు. వీరు మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు, బాచిన ఆంజనేయలు సమక్షంలో చేరగా హనిమిరెడ్డి అద్దంకి పార్టీ కార్యాలయంలో పార్టీ కండువా వేశారు. ఈసందర్భంగా చిన హనిమిరెడ్డి మాట్లాడుతూ పార్టిలోకి చేరిన వారంత గ్రామాలలో పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు.

మేదరమెట్లలో...

మేదరమెట్ల: మండల కేంద్రమైన కొరిశపాడు గ్రామంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో హనిమిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తనపై ప్రజలు చూపుతున్న ఆదరణ చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో అద్దంకిలో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయం అన్నారు. 10వ తేదీన పీ.గుడిపాడు జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన సిద్ధం సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. గ్రామానికి చెందిన గోలి రమణబాబు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పది కుటుంబాలు టీడీపీ పార్టీని విడిచి వైఎస్సార్‌సీపీలోకి ఆదివారం హనిమిరెడ్డి సమక్షంలో పార్టీ కండువాలను వేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నారు.



కొరిశపాడులో పార్టీలో చేరిన వారితో హనిమిరెడ్డి



పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హనిమిరెడ్డి

చెన్నుపాటి మరణం బ్యాడ్మింటన్‌కు తీరని లోటు

చీరాల రూరల్: చెన్నుపాటి నాగేశ్వరరావు ఆకస్మిక మరణం షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు తీరని లోటని ప్రకాశం జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు పేర్కొన్నారు. ఆదివారం కొత్తపేటలోని రావి జయలక్ష్మి ఇండోర్ స్టేడియంలో నాగేశ్వరరావు సంతాప సభ నిర్వహించారు. ముందుగా అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడారు. షటిల్ బ్యాడ్మింటన్ బలోపేతానికి నాగేశ్వరరావు అనేక సేవలందించినట్లు చెప్పారు. ఆయన ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరిగా పనిచేశారని, ఆయన హయంలో రాష్ట్రస్థాయి నుంచి జిల్లా స్థాయి పోటీలను చీరాలలో నిర్వహించి బ్యాడ్మింటన్‌కు మంచి గుర్తింపు తీసుకువచ్చారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్‌కుమార్, కరణం పున్నయ్య చౌదరి, డాక్టర్ హనుమాన్ రామకృష్ణ క్రీడాకారులు పాల్గొన్నారు.

352 మద్యం బాటిళ్లు సీజ్

జే.పంగులూరు: మండల పరిధిలోని రేణింగవరం గ్రామ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న 352 మద్యం బాటిళ్లను రేణింగవరం పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. ఎస్సై తిరుపతిరావు వివరాల మేరకు రేణింగవరం గ్రామంలోని ప్రభుత్వ మద్యం దుకాణంలో సెల్స్ మెన్‌గా పనిచేస్తున్న ఆదే గ్రామానికి చెందిన బి జనార్దన్ రెడ్డి, అధిక లాబాల కోసం మరో వ్యక్తి వలపర్ల గ్రామానికి చెందిన పి నరేష్ ఇద్దరు ప్రభుత్వ మద్యం దుకాణంలో నుంచి 352 క్వార్టర్ బాటిలు తీసుకొని వెళ్తున్నారు. విషయం తెలిసిన రేణింగవరం ఎస్సై కేకే తిరుపతిరావు ఇద్దరిని అదుపులోకి తీసుకొని కేసునమోదు చేశారు.

23 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో సమన్వయకర్త కరణం వెంకటేష్

చీరాల: మున్సిపాలిటీ పరిధి 33వ వార్డులో పలు పార్టీలకు చెందిన 23 కుటుంబాల నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు. ఆదివారం చీరాల నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి వెంకటేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో తలకాయల ఏలియా, గర్నపూడి ఎలిషా, దావువూరి రాజారావు, బల్లికురవ సాల్మన్, బడుగు భూషణం, జాగర్లమూడి రూబెన్, కొప్పోలు చిన్నోడు, బడుగు కోటేశ్వరరావు, బడుగు ఆనందరావు, బల్లికురవ ఇస్సాకు, దావులూరి సురేష్, రావూరి ఎఫ్రాయం, దావులూరి బుజ్జి, గర్నెపూడి గిద్దోను, బడుగు లాజర్, మల్లెల శ్యామ్, కిషోర్, జంగా సురేష్, తలకాయల సుధీర్ ఉన్నారు.

తూకంలో తేడాలొస్తే కేసులు

అద్దంకి: తూకంలో తేడా వస్తే కేసులు సమోదు చేస్తామని బాపట్ల తూనికలు, కొలతల శాఖ అధికారి నాగేశ్వరరావు అన్నారు. ఆయన పట్టణంలోని పలు దుకాణాల్లో ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు దుకాణాల్లో విక్రయించే బియ్యం బస్తాల తూకంలో 25 కిలోలకు బదులుగా 24 కిలోలు ఉండటాన్ని గమనించారు. బియ్యం ప్యాకింగ్ చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. వినియోగదారులకు మోసం చేస్తే కేసులు నమోదు చేస్తామని చెప్పారు. తూకం రాళ్లు, కాటాలను తూనికలు కొలతల శాఖ అధికారులతో తనిఖీ చేయించుకుని ముద్ర వేయించుకోవాలని చెప్పారు.



బియ్యం బస్తా తూకాన్ని పరిశీలిస్తున్న అధికారి నాగేశ్వరరావు

ఆర్‌బీకేల్లో ఈ-క్రాప్ నమోదు జాబితా

బల్లికురవ: రబీలో రైతులు సాగుచేసిన 2950 హెక్టారుల్లో వివిధ పంటలకు ఈ-క్రాప్ నమోదుతో తదుపరి సామాజిక తనిఖీ 20 ఆర్‌బీకెల్లో జాబితాలు ప్రదర్శించినట్లు వ్యవసాయాధికారి ఎస్‌పీపి కుమారి తెలిపారు. జాబితాల ప్రదర్శనతో ఆదివారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంలో కుమారి మాట్లాడుతూ ఆర్‌బీకెల్లో ప్రదర్శించిన ముసాయిదా జాబితాల్లో అభ్యంతాలు ఉంటే లిఖిత పూర్వకంగా వెంటనే తెలియజేయాలన్నారు. ఈనెల 7వ తేదీన తుది జాబితాలను ప్రదర్శిస్తామని కుమారి వివరించారు. సభల్లో ఆయా గ్రామాల వీఆర్వోలు సెక్రటరీలు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వీపీఏలు పాల్గొన్నారు.



ఈ-క్రాప్ నమోదు జాబితాను ప్రదర్శిస్తున్న ఏవో

వాడరేవు తీరంలో సండే సందడి



పర్యాటకులతో కళకళలాడుతున్న తీరం

చీరాల టౌన్: మండలంలోని వాడరేవు తీరంలో ఆదివారం సందడి నెలకొంది. చీరాల, పర్చూరు, చిలకలూరిపేట తదితర నియోజకవర్గాలకు చెందిన పర్యాటకులతో పాటుగా తెలంగాణా రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన పర్యాటకులు వాడరేవుకు రావడంతో తీరంలో పర్యాటకుల కళ సంతరించుకుంది. చీరాల వాడరేవుకు అధికసంఖ్యలో పర్యాటకులు వచ్చి ఆనందరంగా తీరంలో గడిపారు. యువకులు, చిన్నారులు తీరంలో సందడి చేస్తు స్నానాలు చేసి సముద్రపు మన్నుతో ఆటలాడుకుంటూ హాయిగా గడిపారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా సివిల్, మెరైన్ పోలీసులు తీరం వెంట బందోబస్తు నిర్వహించారు.

నిత్యావసరాలు అందజేత

చీరాల రూరల్: వాకర్స్ ఇంటర్నేషనల్ ఎన్ఆర్అండ్‌పీఎం హైస్కూలు చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పేరాల భద్రావతి సమేత భావనారుషి దేవస్థానంలో అన్నసంతర్పణ కోసం నిత్యావసర సరుకులు అందజేశారు. వాకర్స్ సభ్యులు గోలి మల్లికార్జునుడు వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలలో భాగంగా వితరణ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.